RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 77 | పేజీలు : 4 | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు..

కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి

కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ

ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత

బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు

విశాఖకు ఐటీ కళ



- చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ
- రూ.526.25 కోట్ల విలువైన 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర
- విశాఖలో భారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్
- కొత్త ప్రాజెక్టులతో వేల సంఖ్యలో పెరగనున్న ఉపాధి అవకాశాలు
- విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రానికి రూ.526.25 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టులన్నీ ప్రధానంగా విశాఖపట్నం కేంద్రంగా రానుండటంతో, నగరం త్వరలో గ్లోబల్ టెక్ హబ్‌గా మారనుంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవతో దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని, దీని ఫలితంగానే తాజా పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో రెండు భారీ సంస్థలు విశాఖలో తమ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాయి. ప్రముఖ గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ డెలాయిట్, రూ.43.75 కోట్ల పెట్టుబడితో 2,500 సీట్ల సామర్థ్యంతో అత్యాధునిక ఆపరేషన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. అదేవిధంగా, ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ ఫిన్‌కార్ప్ రూ.100 కోట్ల పెట్టుబడితో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - మిగతా 3లో

పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి



ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి

50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం

పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్లు అనుమానం

ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు



దానం నాగేందర్‌కు హైకోర్టులో షాక్

- ఎమ్మెల్యేగా అనర్హత వేటు!
- 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత వర్తింపు
- స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ధర్మాసనం
- బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం
- కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ
- ఏలేటి, కౌశిక్‌రెడ్డి వేర్వేరు పిటిషన్లు
- ఖైరతాబాద్ స్థానం ఖాళీగా అయినట్లు స్పష్టీకరణ

సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం



- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం
- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ

హైదరాబాద్

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం - మిగతా 3లో

చెబితే నేనే భోజనం పెట్టి పాలం చూపించేవాడ్ని

సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన.. వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య

3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్

తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణ

అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు



పన్నుల వసూళ్లలో భారీ జోరు



రూ.12.12 లక్షల కోట్లు దాటిన ఆదాయం!

నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 13 శాతం పెరుగుదల

స్థూల పన్ను వసూళ్లు రూ.14.3 లక్షల కోట్లు

కార్పొరేట్ పన్నులో 19.48 శాతం వృద్ధి

ఎస్‌టీటీ వసూళ్లలో 53 శాతం పెరుగుదల

అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరుగుదల

ద్రవ్యలోటు లక్ష్యంలో 26.8 శాతం నమోదు




ఏపీకి ఐటీ, క్వాంటం

కంపెనీల క్యూ

- వేల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఏపీకి తరలివస్తున్న టెక్ కంపెనీలు
- రూ.526 కోట్ల పెట్టుబడులతో 10 ఐటీ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం
- విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ భారీ ఆపరేషన్స్ సెంటర్ల ఏర్పాటు
- అమరావతి కేంద్రంగా క్వాంటం టెక్నాలజీ హబ్.. రూ.2,700 కోట్లతో సృష్టి క్వాంటం సంస్థ
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9,000 కొత్త ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం

ఎల్నినో పరిస్థితులపై సహకరించండి

- తెలంగాణకు కొత్తగా 2లక్షల ఇళ్లు కేటాయింపు..
- కేంద్రమంత్రికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు!
- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగింది
- అయితే ఎల్నినో కారణంగా తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసింది
- వ్యవసాయ రంగంలో ఈ ఎల్నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలి



హైదరాబాద్

పీఎంఏవై-జీ పథకంలో భాగంగా తెలంగాణకు 2 లక్షల ఇండ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తాజాగా ఆయనతో భేటీ అయిన సీఎం.. రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇండ్లను కూడా వీలైనంత త్వరగా కేటాయించాలని కోరారు. అలాగే ఎల్నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. హైదరాబాద్‌లోని మదాపూర్‌లో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి కేంద్ర - మిగతా 3లో

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం 18 సెప్టెంబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పాలం బాట పట్టిన ఎర్ర బస్సు..!!

.....అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

.....ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన....ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు జవనడుకు రంగ

....బస్సులో సుమారు 100 మంది విద్యార్థులు ఉన్నట్లు గ్రామస్తుల వెల్లడి



పెనుగొండ జనానికి..

"కొండ"ంత అండగా సవితమ్మ..!!

సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదు

విజన్‌తో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

10, 11 వార్డుల్లో పర్యటించిన మంత్రి సవిత

రూ.20 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం.





పెనుకొండ సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖల మంత్రి, సవితమ్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో మంత్రి సవితమ్మ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలను నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా విని, స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలు తమ వార్డుల్లోని పలు చిన్నచిన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

లిరూ20 .కోట్లతో అభివృద్ధి పనులు

పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే 10, 11వ వార్డుల్లో సుమారు రూ.40 లక్షల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం మరో రూ.60 లక్షలతో - మిగతా3లో

దొంగల.... దొంగ దీక్షలను జనం నమ్మరు..!!

....వైసీపీ నాయకుల దీక్షలపై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన

....వేపకుంటలో రూ.1.25కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

....అధికారంలో ఉండగా పని చేయకుండా ఇప్పుడు దీక్షలు చేస్తారా..?

....పేరూరు కాలువ పనులు ఎలా జరుగుతున్నాయో చూడాలన్న సునీత



కనగానపల్లి సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం.


అధికారంలో ఉండగా పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పరిటాల రవీంద్ర కాలువ పనులు చేయకుండా ఇప్పుడు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మరని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం వేపకుంట గ్రామంలో రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 50లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను, 35 లక్షల ఆర్.డి.ఎస్.ఏ, ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. అలాగే 40లక్షల జల జీవన మిషన్ నిధులతో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా త్రాగునీటి సరఫరా చేయు పథకాన్ని కూడా ప్రారంభించారు. ఒకే గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ వేపకుంట గ్రామం అంటే పరిటాల రవీంద్రతో పాటు ఆయన తండ్రి శ్రీరాములుకు కూడా చాలా ఇష్టమన్నారు. మాకు ఎంతో మంది కుటుంబసభ్యుల్లాంటి వారు ఇక్కడ ఉన్నారన్నారు. గ్రామంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఈ పనులకు శంకుస్థాపన చేసినప్పుడు ఇవి ఎప్పటికి పూర్తి చేస్తారని కొందరు - మిగతా3లో

నాడు ప్రజలను గాలికి వదిలేసి... నేడు కపట ప్రేమ చూపుతున్నారు.

....వైసీపీ హయాంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదు.

..... కూటమి ప్రభుత్వం ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతోంది:

.....తనకల్లు ప్రజా ధర్బార్ లో.....ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్.



తనకల్లు సెప్టెంబర్ 18 సీమవార్త సాయంత్రం

తనకల్లు మండల పరిధిలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని, అధికారులను సమన్వయం చేసి పరిష్కారం చూపుతున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా పాలన సాగిందని విమర్శించారు. అప్పుడు ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని పరిస్థితి. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని, అధికారుల సమక్షంలో పరిష్కారం చూపిస్తున్నాంఅని అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతుల కష్టాలు వచ్చిన తర్వాత స్పందించడం కాదు. ముందు గానే పరిస్థితులను అంచనా వేసి చర్యలు తీసుకోవడమే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ విధానం అని పేర్కొన్నారు.వైసీపీ పాలనలో ప్రజలను గాలికి వదిలేసిన వారు ఇప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా విమర్శలు చేయడం కాదు.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలే గమనిస్తున్నారుఅని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని, కదిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రామనాయక్, మరియు వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, తనకల్లు మండల ప్రజలు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం 18
సెప్టెంబర్ 2026

పొలం బాట పట్టిన ఎర్ర బస్సు..!!







మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంకాలం.
నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండల పరిధిలోని కడుపులయపాళ్యం గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం విద్యార్థులతో వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రహదారి పక్కనున్న పొలంలోకి దూసుకెళ్లింది. గ్రామ సమీపంలోని మలుపు వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు నాచేపల్లి నుంచి గుడిబండ మీదుగా జవనడుకు, రామయ్యనహట్టి, కడుపులయపాళ్యం, గ్రామాల మీదుగా మడకశిరకు ఈ ఆర్టీసీ బస్సు రాకపోకలు సాగిస్తోంది. విద్యార్థులను తీసుకెళ్తున్న సమయంలో కడుపుల యపాళ్యం సమీపంలోని టర్నింగ్ వద్ద బస్సు అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లింది.బస్సులో సుమారు 100 మంది విద్యార్థులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రమాద విషయం తెలుసుకున్న ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు జవనడుకు రంగ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల పరిస్థితి, ప్రమాదానికి గల కారణాలపై స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదానికి గల కారణాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని జవనడుకు రంగ కోరారు.

మలేరియా మాటతో... వైద్య బృందం పరుగులు.

...బత్తలపల్లి తండాలో మలేరియా కలకలం
సహాయ మలేరియా అధికారి లక్ష్మి నాయక్ పర్యటన.



గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం బత్తలపల్లి తండాలో ఒక మహిళకు మలేరియా సోకినట్లు నిర్ధారణ కావడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా సహాయ మలేరియా అధికారి లక్ష్మి నాయక్‌లి బృందంతో కలిసి శుక్రవారం తండాకు చేరుకుని పర్యటించారు. మలేరియా సోకిన మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అవసరమైన మందులు అందుతున్నాయా లేదా అని పరిశీలించి, పూర్తిగా కోలుకునే వరకు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని ఆశా కార్యకర్తలకు సూచించారు.అనంతరం తండాలోని ఇళ్లను పరిశీలించిన అధికారి, దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అధికారి సూచనలు:..

ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి,నిద్రించే సమయంలో దోమతెరలు తప్పనిసరిగా వాడాలి, జ్వరం వస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించు కోవాలి.తండాలో ఫాగింగ్, దోమలార్వా నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో మలేరియా వ్యాప్తి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని లక్ష్మి నాయక్ తెలిపారు.వారి వెంట జిల్లా మలేరియా కార్యాలయం ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు హిందూపూర్ మలేరియా సుబ్యూనిట్ సూపర్ ?వైసర్ గంగాధర్, ఆరోగ్య కార్యకర్తలు చెన్నారెడ్డి, చెన్నకేశవ రెడ్డి ఎం ఎల్ హెచ్ పి రమ్య, ఏఎన్ఎం లక్ష్మి దేవీ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

చెబితే నేనే భోజనం పెట్టి పాలం చూపించేవాడ్ని

సిద్దిపేటలోని తన భూములను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన భూములను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తున్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. “ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్దిపేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు? ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు” అని ఆయన వ్యాఖ్యానించారు. తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

పన్నుల వసూళ్లలో భారీ జోరు..

కేంద్ర ప్రభుత్వానికి పన్నుల ఆదాయం భారీగా పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 17 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 13 శాతం పెరిగి రూ. 12.12 లక్షల కోట్లకు చేరాయి. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) శుక్రవారం విడుదల చేసిన గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఇదే సమయంలో స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15 శాతానికి పైగా పెరిగి రూ. 14.3 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు 19.48 శాతం పెరిగి సుమారు రూ. 5.56 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వ్యక్తిగత ఆదాయ పన్ను, హిందూ అవిభక్త కుటుంబాల (హెచ్‌యూఎఫ్) నుంచి వచ్చిన వసూళ్లు 6 శాతం పెరిగి రూ. 6.16 లక్షల కోట్లకు పైగా చేరాయి. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్‌టీటీ) వసూళ్లలోనూ భారీ పెరుగుదల కనిపించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 53 శాతం పెరిగి రూ. 40,214 కోట్లకు చేరాయి. పన్ను రిఫండ్ల జారీ కూడా 29 శాతానికి పైగా పెరిగి రూ. 2.2 లక్షల కోట్లను దాటింది. మరోవైపు సెప్టెంబర్ 17 వరకు అడ్వాన్స్ ట్యాక్స్ వసూళ్లు 16.18 శాతం పెరిగి రూ. 5.22 లక్షల కోట్లకు చేరాయి. ఇందులో కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 18 శాతం పెరిగి రూ. 4.16 లక్షల కోట్లుగా, నాన్-కార్పొరేట్ అడ్వాన్స్ ట్యాక్స్ 9.24 శాతం పెరిగి రూ. 1.06 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

చావిరిలో భార్య చేతిలో భర్త హత్య

--కుటుంబ కలహాలతో భర్తపై దాడి. --చికిత్స పొందుతూ మృతి



కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 18, సీమవార్త : సాయంత్రం
కళ్యాణదుర్గం మండలం చావిరి గ్రామంలో కుటుంబ కలహాలు విషాదాంతంగా మారాయి. భార్య పదునైన ఆయుధంతో భర్తపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన భర్త చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. చావిరి గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు (67), అతని భార్య కుమ్మరి రత్నమ్మ (55) మధ్య కుటుంబ విషయాలకు సంబంధించి కొంతకాలంగా విభేదాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో నాగరాజు తన ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో రత్నమ్మ పదునైన ఆయుధంతో ఆయన తలపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడిలో నాగరాజుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నాగరాజు శుక్రవారం ఉదయం 5.50 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు కుమ్మరి గుండన్న (39), నారాయణపురం గ్రామం, కళ్యాణదుర్గం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు క్రైమ్ నంబర్ 115/2026 కింద భారతీయ న్యాయ సంహిత (దీఎూ) సెక్షన్ 103(1) ప్రకారం హత్య కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలే ఘటనకు ప్రధాన కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలు, దాడి జరిగిన పరిస్థితులు, ఉపయోగించిన ఆయుధం తదితర అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

పావగడ వద్ద...బైక్ ఢీకొని పాదచారి మృతి.

పావగడ సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. బైక్ ఢీకొన్న ఘటనలో పాదచారి మృతి చెందిన ఘటన తాలూకాలోని టీఎన్ పేట గ్రామంలో జరిగింది. నాగలమడకె హోబళీ శ్రీరంగపుర తాండాకు చెందిన గోవింద్ నాక్కా (58) మృతుడు. గోవింద్ నాక్కా టీ.ఎన్. పేట సమీపంలోని ప్రైవేట్ క్రషర్‌లో పని చేసేవాడని. సెప్టెంబర్ 17 సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో టీ.ఎన్ పేటగ్రామం లోని రాజు నాయక్ దుకాణం వైపు నుంచి క్రషర్ వైపు రోడ్డు ఎడమవైపు నడుచుకుంటూ వెళ్తుండగా, రొప్పగ్రామనుండి టీ. ఎన్ పేట కు వస్తున్న బైక్ రైడర్ మారుతి ఢీ కొట్టాడు. ప్రమాదంలో తల, భుజం, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులువైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స ఫలించక రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందాడు. బైక్ రైడర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి బంధువులు పావగడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సవితమ్మ ఆదేశాలతో...నీళ్ల కోసం నేతలు.

గోరంట్ల జనానికి....నీటి సమస్య పరిష్కారానికై చర్యలు.
విరివిగా బోర్లు వేయండి... ఫలితం దక్కకపోతే ట్యాంకర్ల ద్వారా నీళ్లు ఇవ్వండి
పట్టణ చివరు ప్రాంతాల్లో పర్యటించిన... మండల కన్వీనర్ టీం.



గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకూడదని వెంటనే కావలసిన చేపట్టాల్సిన చర్యలపై దృష్టి సాధించాలని మంత్రి సవితమ్మ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరికి ఆదేశించడంతో ఆయన స్థానిక టిడిపి నాయకులను వెంటబెట్టుకొని పట్టణ చివర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ చివరలోని కసిరెడ్డిపల్లి, మరియు కాలేజీ ప్రాంతం, తాసిల్దార్ కార్యాలయం ఏరియా, పెద్ద చెరువు ప్రాంతాల్లో పర్యటించి అయా ప్రాంతాల్లో నూతన బోర్లు వేయడానికి గల అవకాశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ మంత్రి సవితమ్మ ఆదేశాలతో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పట్టణ చివర ప్రాంతాల్లో నూతన బోర్లు వేయడానికి ప్రయత్నిస్తున్నామని అందుకోసం శనివారం జియాలజిస్ట్ రాబోతున్నాడని తెలిపారు. వేయబోవు నూతన బోర్ల ద్వారా నీరు సమృద్ధిగా రాకపోతే పట్టణంలో ట్యాంకర్ల ద్వారానే ప్రజలకు నీరు అందించాలని మంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీడీవో కమలాబాయి,నిమ్మల శ్రీధర్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, పాయల రమణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, మేకల జయరాం, బిజెపి నేత శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొంగల....దొంగ దీక్షలను జనం నమ్మరు..!!





-మొదటిపేజీ తరువాయి
మాట్లాడారని.. కానీ 3నెలల్లోనే చేసి చూపించామన్నారు. పంచాయతీ భవనం, నీటి సమస్య తీరిందన్నారు. ప్రస్తుతం కొత్త పింఛన్లు కావాలని చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని.. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పార్టీలకతీతంగా ఇస్తామన్నారు. గత ప్రభుత్వంలో టీడీపీ సానుభూతిపరుల పింఛన్లు తొలగించారన్నారు. పేరూరు డ్యాంకు నీరు ఇచ్చేందుకు తాము కాలువ కోసం భూములు అడిగితే రైతులు ఉదారంగా ముందుకొచ్చారన్నారు. పార్టీ మారిన తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ నాయకులు కనీసం భూపరిహారం కూడా ఇవ్వలేదన్నారు. వారు ఆ రోజే ఈ పనులు పూర్తి చేసి ఉంటే.. పేరూరుకు నీరు వచ్చి ఉండేదన్నారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయని.. దీనిపై విమర్శలు చేస్తున్న వారు కాలువ మీదకు వెళ్లి చూడాలన్నారు. కళ్లు ఉండి కూడా చూడలేని వారు మేము ఏమీ చేయలేదని.. ఇప్పుడు నీరు ఇవ్వాలంటూ దీక్షలు చేస్తున్నారని.. వారికి అంత చిత్తశుద్ధి ఉంటే గత ఐదేళ్లలో ఈ పనులు ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇక్కడ భూములిచ్చిన రైతులకు పరిహారం కచ్చితంగా అందిస్తామని.. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ విషయాన్ని స్వయంగా చెప్పారన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ కూడా పూర్తి చేస్తామన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు గ్రామంలో 9ఎకరాల భూమి కొనుగోలు చేసి పట్టాలిచ్చామన్నారు. అయితే కొందరు ఇళ్లు కట్టుకోకపోవడం వలన ఆ తర్వాత వచ్చిన వైసీపీ వారు భూమిని ఆక్రమించారన్నారు. దీనిపై కోర్టుకు కూడా వెళ్లినట్టు చెప్పారు. తహసీల్దార్ వెంటనే చొరవ తీసుకుని ఇక్కడ పేదలకు పట్టాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు భజన మందిరం కావాలని గ్రామస్తులు అడిగారని త్వరలో వాటిని మంజూరు చేయిస్తామని, ముఖ్యంగా ప్రజలకు ఎవరు మంచి చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలని.. మాటలు చెప్పే నాయకులకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

పెనుగొండ జనానికి..
"కొండ"ంత అండగా సవితమ్మ..!!





-మొదటిపేజీ తరువాయి
వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మొత్తంగా మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం గ్రామ కంఠంలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి పొజిషన్ పత్రాలను లబ్ధిదారులుకు నేరుగా వారి ఇంటి దగ్గరే మంత్రి సవిత అందజేశారు

సాగునీటిపై జగన్ వ్యాఖ్యలకు మంత్రి సవిత ఫైర్

ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యలను మంత్రి సవిత తీవ్రంగా తప్పుబట్టారు. సాగునీటి గురించి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ప్రాంతానికి నీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. వర్షాభావం, ఎల్‌నినో వంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి, రైతులకు నీటి కొరత లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని చెప్పారు.పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల, వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభించామన్నారు. అదేవిధంగా హంద్రీ--నీవా పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

శ్రీరాములయ్య కాలనీలో నాగులకట్ట అభివృద్ధికి రూ.లక్ష

పెనుకొండలోని శ్రీరాములయ్య కాలనీలో నాగులకట్ట అభివృద్ధి కోసం మంత్రి సవిత తన సొంత నిధుల నుంచి రూ.లక్ష కేటాయించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ, పెనుకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి సవిత అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అయినవాళ్లకు అన్న ప్రసాదం చేసిన నిమ్మల శ్రీధర్.

నిమజ్జన్న వేడుకల్లో...300: మందికి అన్న ప్రసాదం సమకూర్పు.



గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని నేత కార్మికులు నివాసముండే చౌడేశ్వరి కాలనీలో వినాయకుని గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం లో నిమజ్జన వేడుకలను పురస్కరుచుకొని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నేత సామాజిక వర్గ నేత నిమ్మల శ్రీధర్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపం నిర్వాహకుల కోరిక మేరకు నిమ్మల శ్రీధర్ చౌడేశ్వరి కాలనీలోని వినాయకుని గుడి వద్ద దాదాపు 300 మందికి అన్న ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు.ఈ నేపథ్యంలో వినాయకుని మండపంలో నిమ్మల శ్రీధర్ ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండప నిర్వాహకులు నిమ్మల శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండప నిర్వాహకులు బండా మహేష్, అంబే సత్యనారాయణ, వట్టే లక్ష్మీనారాయణ, నాగరాజు, కురుబ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

వేడి భోజనం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం.

గోరంట్ల సచివాలయం 2 అవగాహన కార్యక్రమాలు.

పాల్గొన్నారు ఈ ఓ ఆర్ డి రామకృష్ణ, సూపర్వైజర్ శంకరమ్మ.



గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. బాల్యవివాహాల నిరోధక కమిటీలకు అవగాహన కార్యక్రమ సమావేశాలు పట్టణంలోని రెండవ సచివాలయంలో ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. గోరంట్ల సచివాలయం -2 లో తొమ్మిదవ జాతీయ పోషణ సందర్భంగా 18వ తేదీ నిర్వహించాల్సిన కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో వేడి భోజనం గురించి తల్లులకు అవగాహన అంగన్వాడి కేంద్రంలో తాజాగా వేడి భోజనం మరియు అవగాహన సందేశం మీ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు వారి మానసిక ,శారీరక, మరియు సామాజిక అభివృద్ధి ప్రీస్కూల్ విద్య ఎంతో అవసరం. అందువల్ల అవగాహన 3-6 సంవత్సరాల పిల్లలను ప్రతిరోజుఅంగన్వాడీ కేంద్రానికి పంపించవలనని అవగాహన ఇవ్వడం జరిగింది. ఇంట్లో కూడా ఆకుకూరలు కూరగాయలు, పప్పులు చిరుధాన్యాలు, వంటి ఆహార పదార్థాలు ఇవ్వాలి. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం పరిశుభ్రత పాటించటం అలవాటు చేయాలి. గుడ్డు, పాలు మరియు ఇతర పోషకాహార పదార్థాలను పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలి. పిల్లల తల్లులు అంగన్వాడీ కార్యకర్తతో నిరంతరం సంప్రదిస్తూ పిల్లల ఎదుగుదల ,హాజరు మరియు అభివృద్ధిని తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రూప, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, ఎమ్మెస్ కే లక్ష్మి, చంద్రసేన, జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ శివలత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నుండి కౌన్సిలర్ రాజేష్, అంగన్వాడి వర్కర్స్ నూర్జహాన్, గాయత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సిద్ధి వినాయకునికి ... వరసిద్ధి పూజలు.

పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.. భగవద్గీత అందజేసిన వృషభ దేవుడు.



గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. గోరంట్ల పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి వెనుక 4వ వార్డ్ లో ఏర్పాటు చేసిన సిద్ధి వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వృషభ దేవుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన నిమ్మల విద్యాధరణికి తీర్థ ప్రసాదాల అందజేత అనంతరం పవిత్రమైన భగవద్గీతను ఆమెకు అందజేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున వినాయకుని పూజ కార్యక్రమం పాల్గొని తదుపరి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో వృషభ దేవుడు, దేవాంగం నరేష్ వరసిద్ధి వినాయక యూత్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

గోరంట్ల తాసిల్దార్ కార్యాలయం ముందు... వీఆర్ఏల దీక్ష.

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రెండో రోజు చేపట్టిన దీక్ష.



గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గోరంట్ల మండల విఆర్ ఏ లు జేఏసీ కూటమిగా ఏర్పడి నిరసనలకు శ్రీకారం చుడుతూ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రెండవ రోజు దీక్షను కొనసాగించారు.ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న వీఆర్ఏలు మాట్లాడుతూ పే స్కేలు అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని వంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే విధంగా దీక్షలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు ఇ.వినోద్ కుమార్,వి.నాగప్ప, టి.శివప్ప, వి.నారాయణ, వి.శివకుమార్ వై .నరసింహులు కె. నరసింహులు వి.గంగాధర్ టి.ఆంజనేయులు వి.వెంకటేష్ బాబు వి.నరసింహప్రసాద్ టి. లక్ష్మీనారాయణ టి.లక్ష్మి దేవమ్మ టి.ప్రభావతి,వి. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రఘువీరా రెడ్డిని కలిసిన మచ్చా రామలింగారెడ్డి



మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. సిడబ్ల్యుసి మెంబర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డిని నీలకంఠాపురంలో శుక్రవారం మచ్చరామిలింగారెడ్డి కలిశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి నీలకంఠాపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నీలకంఠాపురంలోని నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని నీలకంఠాపురం గ్రామం నందు మాజీ మంత్రి రఘువీరారెడ్డి తో మచ్చా రామలింగారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. జిల్లా రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.

పరిష్కారానికి నోచుకోని వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు


పుట్టపర్తి తహశీల్దార్ కార్యాలయం ముందు మూడో రోజు కొనసాగిన వీఆర్ఏల నిరవధిక సమ్మె

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



పుట్టపర్తి, సెప్టెంబర్ 18 (సీమవార్త సాయంకాలం బ్యూరో) : రాష్ట్రంలోని వీఆర్ఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏపీ వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో పుట్టపర్తి తహశీల్దార్ కార్యాలయం ముందు గురువారం మూడో రోజు నిరవధిక సమ్మె కొనసాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. వీఆర్ఏల ప్రధాన సమస్యలైన పే స్కేలు అమలు, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా నియమించడం, అర్హులందరికీ ప్రమోషన్లు ఇవ్వడం, చనిపోయిన వీఆర్ఏ కుటుంబాల్లో అర్హత, వయసుతో నిమిత్తం లేకుండా కారుణ్య నియామకాల కింద ఉద్యోగం ఇవ్వాలని గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. ఆగస్టు 19న ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చలో సీసీఎల్ఏ కార్యాలయం (మంగళగిరి) కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా తమ సమస్యలు పరిష్కారం కాకపోతే సెప్టెంబర్ 16 నుంచి సహాయ నిరాకరణ చేపడతామని సీసీఎల్ఏ ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 16 నుంచి రాష్ట్రంలోని ప్రతి ఎంఆర్వో కార్యాలయం వద్ద దీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులప్ప, నరసింహులు, చిన్న ఓబులప్ప, షమీం తాజ్, పోతలయ్య, పూజారి చంద్రమోహన్, లక్ష్మి, మహేష్, పుట్టపర్తి గంగాద్రి, సోము, మాధవి, వెంకటలక్ష్మమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కుమార్తెను పరామర్శించిన వైకాపా నాయకులు



మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంత్రం. మడకశిర ఎంపీపీ కవితా సత్యనారాయణ కుమార్తెను శుక్రవారం వైకాపా నాయకులు పరామర్శించారు. ఎంపీపీ కవితా సత్యనారాయణ కుమార్తె కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా హెచ్.ఆర్.పాళ్యం లో ఎంపీపీ సత్య నారాయణ కూతురిని పరామర్శించి అమ్మాయి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుంటున్న రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఓంకుమార్, పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరిష్, వైఎస్ఆర్సిపి నాయకులు నాగభూషణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి.. నిరవధిక సమ్మెకు నోటీసు

...పే స్కేల్, ప్రమోషన్లు, నామినల్ వీఆర్ఏల రెగ్యులరైజేషన్ కోసం డిమాండ్





డి.హీరేహాల్, సెప్టెంబర్ 18 సీమవార్త సాయంత్రం : తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) జాయింట్ యాక్షన్ కమిటీ నిరవధిక సమ్మెకు నోటీసు ఇచ్చింది. ఈ మేరకు డి.హీరేహాల్ మండల తహశీల్దార్‌కు వీఆర్ఏల సంఘం నాయకులు నోటీసు అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 15వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించినట్లు నోటీసులో పేర్కొన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు కల్పించాలని, నామినల్‌గా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ వీఆర్ఏలుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వీఆర్ఏలు కోరారు.

శ్రీ కాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ సభ్యులు



మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త సాయంకాలం శ్రీకాళహస్తిలోని శ్రీ కాళహస్తీశ్వర స్వామిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ రాధాకృష్ణ (గాంధీ) ఆధ్వర్యంలో శుక్రవారం దర్శించుకున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాబోయే ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విజయం సాధించాలని కోరుకుంటూ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ శ్రీకాళహస్తీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు రాఘవ రాజు దంపతులు, బుల్లబ్బాయి, సరిత, భూలక్ష్మి, కళావతి, పార్వతి హుస్సేన్ దంపతులు, సరోజిని దేవి పద్మ శేఖర్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యం ఉండాలి.

.....కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ.

.....సందర్శించిన శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్.





తనకల్లు,సెప్టెంబర్ 18 సీమవార్త సాయంత్రం తనకల్ మండలం పరిధిలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, మందుల లభ్యత, ఆసుపత్రి పరిసరాల పారిశుద్ధ్యం తదితర అంశాలను శాసన సభ్యులు పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గౌరవ శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ ఆకస్మిక పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881